# మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

- ఉత్తమ సేవలందించిన మహిళా ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు
- స్వయం సహాయక సంఘాలకు రుణాలు పంపిణీ
- నియోజకవర్గ స్థాయిలో కూడా మహిళా దినోత్సవ వేడుకలు
- అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి విస్తృత ఏర్పాట్లు.
- అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.





గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు విస్తృతమైన ఏర్పాట్లు చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏలూరు కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశ మందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ ఏర్పాట్లపై గురువారం సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏలూరు జిల్లా నియోజకవర్గ స్థాయిలలో వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు తమ నియోజకవర్గంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించేలా ఏర్పాట్లను పర్యవేక్షించాలన్నారు. డిఆర్డిఏ , జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆద్వర్యాన వివిధ శాఖల సమన్వయంతో ఇందుకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలన్నారు. వేడుకలు నిర్వహించే ప్రాంగణంలో వివిధ శాఖల ఆద్వర్యంలో స్టాల్స్ ను ఏర్పాటు చేయాలన్నారు. వివిధ శాఖలు స్టాల్స్ ను కూడా ఏర్పాటు చేయాలన్నారు. మహిళల్లో చైతన్యం కలిగించేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. దీనికి సంబంధించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. జిల్లాలో వివిధ రంగాలలో స్వచ్ఛంద సేవలందిస్తున్న మహిళలు, వివిధ శాఖలలో ఉత్తమ సేవలందిస్తున్న మహిళా ఉద్యోగినులకు ప్రశంసా పత్రాలు అందించాలన్నారు. వివిధ రంగాల్లో సత్తాచాటుతున్న మహిళలను సన్మానించాలన్నారు. మహిళా దినోత్సవ కార్యక్రమాలలో మహిళల హక్కులు, మహిళల భద్రతకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు తెలియజేయాలన్నారు. మహిళల రక్షణకు ఉద్దేశించిన శక్తీ యాప్ వంటి వాటిపై మహిళలకు అవగాహన కలిగించాలన్నారు. మహిళలకు హెల్త్ చెకప్ శిబిరాన్ని ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా క్యాన్సర్ స్క్రీనింగ్ కు సంబంధించిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. న్యూట్రిషన్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలన్నారు. మహిళా దినోత్సవ కార్యక్రమంలో మహిళలతోపాటు వివిధ శాఖల జిల్లా అధికారులందరూ తప్పక హాజరు కావాలని సూచించారు.

సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, డిఆర్డిఏ పిడి విజయలక్ష్మి , ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ . భాను ప్రతాప్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. శోభ, ఐసిడిఎస్ పిడి పి. శారద, జిల్లా బి.సి. సంక్షేమ అధికారి ఆర్.వి. నాగరాణి, మెప్మా పీడీ రాజా బాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పోయిన రూ.50 వేల నగదును అప్పగించిన పోలీసులు

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్



దెందులూరు మండలం కొవ్వలి గ్రామానికి చెందిన నందిగం శ్రీకృష్ణ సౌందర్య భగవాన్ తన భార్యతో కలిసి సత్తుపల్లిలో జరిగే ఒక కార్యక్రమానికి వెళ్లేందుకు గురువారం ఉదయం ఏలూరు పాత బస్టాండ్ వద్ద బస్సు ఎక్కారు. బస్సు ఎక్కే సమయంలో అక్కడ ఎక్కువ రద్దీ ఉండటంతో ఆయన జేబులో ఉన్న రూ. 50,000 నగదు పోగొట్టుకున్నారు. ఈ విషయం గమనించిన వెంటనే భగవాన్ ఏలూరు టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న వెంటనే సి.ఐ అశోక్ కుమార్ ఎస్.ఐ మధు వెంకట రాజా,సిబ్బంది తక్షణమే స్పందించి పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించి చర్యలు చేపట్టారు.పోలీసుల వేగ వంతమైన చర్యల ఫలితంగా కేవలం గంట వ్యవధిలోనే పోయిన రూ. 50,000 నగదును గుర్తించి భగవాన్ తిరిగి అందజేశారు.వెంటనే స్పందించిన విషయం పై భగవాన్, ఆయన కుటుంబ సభ్యులు పోలీసులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# పబ్లిక్ ప్రాసిక్యూటర్ జై సారధిని అభినందించిన అడ్వకేట్ బృందం

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు, మార్చి 5 : రిపోర్టర్ : మునిరత్నం



శ్రీకాళహస్తి కోర్టు సముదాయంలోని 12వ అదనపు జిల్లా న్యాయస్థానానికి పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులైన ధారపనేని జై సారధిని పలువురు అభినందించారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయవాది రవికుమార్, ఎం.ఆర్ న్యూస్ ఛానల్ మేనేజింగ్ డైరెక్టర్ మునిరత్నం, అడ్వకేట్లు అరుణ్ కుమార్,రాజేష్ తో పాటుగా, ఈజీ స్పోకెన్ ఇంగ్లీష్ స్పీకర్ అయిన ప్రశాంత్ కుమార్ అదేవిదంగా ప్రజా టీవీ రిపోర్టర్ సాయి తదితరులు జై సారధిని కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా బాధ్యతలు చేపట్టిన జై సారధి న్యాయవ్యవస్థలో న్యాయం నిలబెట్టే విధంగా తన సేవలను అందించాలని కోరుతూ వారు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాల్గొన్నవారు జై సారధి భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

# వాట్సాప్ గవర్నెన్స్ పై విస్తృత అవగాహన కలిగించాలి

- ప్రధాన పనితీరు సూచికలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో నమోదు చేయాలి
- అధికారులతో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సమీక్ష

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్

వాట్సాప్ గవర్నెన్స్ సేవలను ప్రజలందరూ వినియోగించుకునేలా విస్తృత అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో గురువారం వాట్సాప్ గవర్నెన్స్, ప్రభుత్వ శాఖలలో ఆన్ క్లయిమ్డ్ డిపాజిట్లు, అక్షర ఆంధ్ర, కీ పెర్ఫార్మన్స్ ఇండికేటర్స్, డాకుమెంట్స్ ఆన్లైన్ అప్లోడ్, నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ, తదితర అంశాలపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రభుత్వ సేవలను ప్రజల ఇంటివద్దకు తీసుకువెళ్లేందుకు ఉద్దేశించిన వాట్సాప్ గవర్నెన్స్ ను ప్రజలందరూ సద్వినియోగం చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, వాట్సాప్ గవర్నెన్స్ ను గ్రామ స్థాయిలోని ప్రతీ ఇంటివద్దకు తీసుకువెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ శాఖలలో 10 సంవత్సరాలుగా వినియోగంలో లేని బ్యాంకు అకౌంట్లు రద్దు చేసి, సదరు అకౌంట్లలో సొమ్మును కలెక్టరేట్ లోని ప్రభుత్వ ఖాతాకు జమచేసేలా అన్ని శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. శాఖల వారీగా వినియోగంలో లేని బ్యాంకు అకౌంట్ల వివరాలను తెలియజేసి, వాటిలో వినియోగించకుండా నిల్వ ఉన్న నిధులను కలెక్టరేట్ లోని ప్రభుత్వ ఖాతాలో జమ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కోకో సిటీ ఏర్పాటుకు సంబంధించి పనులు వెంటనే చేపట్టాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలలోని డాకుమెంట్స్ ను ఏజెంట్ స్పేస్ నందు అప్లోడ్ చేయాలన్నారు. అక్షర ఆంధ్ర కార్యక్రమం ద్వారా నిర్దేశించిన లక్ష్యాల మేర అభ్యాసకులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలన్నారు. సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, డిఆర్డిఏ పిడి విజయలక్ష్మి , డీఈఓ వెంకటలక్ష్మమ్మ, సమగ్ర శిక్ష ఏపి డి పంకజ్ కుమార్, జిల్లా పరిశ్రమల శాఖ జీఎం వెంకటరావు,



ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ . భాను ప్రతాప్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. శోభ, ఐసిడిఎస్ పిడి పి. శారద, జిల్లా బి.సి. సంక్షేమ అధికారి ఆర్.వి. నాగరాణి, మెప్మా పీడీ రాజా బాబు, ఎక్సయిజ్ సూపరింటెండెంట్ ఆవులయ్య , వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి రూరల్ సిఐగా ఇబ్రహీం బాధ్యతలు స్వీకారం

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు, మార్చి 5: రిపోర్టర్ : మునిరత్నం



శ్రీకాళహస్తి రూరల్ పోలీస్ స్టేషన్‌కు నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సిఐ)గా ఇబ్రహీం గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా భయపడకుండా పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని ఆయన చెప్పారు.

ఇప్పటి వరకు రూరల్ సిఐగా పనిచేస్తున్న నాగరాజుని శ్రీకాళహస్తి టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేసినట్లు తెలిపారు.

# సరస్వతి విగ్రహ ప్రతిష్టతో పంగూరు స్కూల్‌కు శాశ్వత వేదిక

## - గిరిధర్ రెడ్డి సేవలకు విద్యార్థుల కృతజ్ఞతలు

- 'థాంక్యూ గిరిధర్ రెడ్డి సార్' నినాదాలతో మారుమోగిన పాఠశాల ప్రాంగణం




ఏర్పేడు, మార్చ్ 05,గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్

శ్రీకాళహస్తి నియోజకవర్గం , ఏర్పేడు మండలం పరిధిలోని "పంగూరు జిల్లా పరిషత్ హైస్కూల్" లో సేవా కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ పాఠశాలకు శ్రీ పార్వతీ సమేత శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయం ధర్మకర్త గంగలపూడి గిరిధర్ రెడ్డి తన సొంత నిధులతో దాదాపు రూ. 3.50 లక్షలు వెచ్చించి రేకుల షెడ్డుతో కూడిన శాశ్వత స్టేజ్ నిర్మించి, సరస్వతి దేవి విగ్రహాన్ని ప్రతిష్టించి పాఠశాలకు అంకితం చేశారు. పాఠశాలను సందర్శించిన సందర్భంగా ప్రధానోపాధ్యాయులు స్టేజ్ అవసరాన్ని వివరించగా, వెంటనే స్పందించిన గిరిధర్ రెడ్డి "విద్యార్థుల కోసం కావాల్సిన వేదికను నా సొంత నిధులతో నిర్మిస్తాను" అంటూ ప్రకటించారు. ఇచ్చిన మాట ప్రకారం తక్కువ కాలంలోనే నిర్మాణ పనులు పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. దాదాపు రూ. 3.50 లక్షల వ్యయంతో నిర్మించిన ఈ పక్కా స్టేజ్‌తో ఇకపై ప్రార్థనలు, జాతీయ పండుగలు, సాంస్కృతిక కార్యక్రమాలు సౌకర్యవంతంగా నిర్వహించుకోగలమని పాఠశాల వర్గాలు తెలిపారు. స్టేజ్ ప్రాంగణంలో సరస్వతి దేవి విగ్రహాన్ని ప్రతిష్టించడం ద్వారా విద్యార్థుల్లో విద్యాభిమానాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సరైన సదుపాయాలు, ప్రోత్సాహం కల్పిస్తే వారు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చాటుతారని అన్నారు. విద్యార్థులు అంటేనే సరస్వతీ పుత్రులు, పుత్రికలని పేర్కొంటూ వారి భవిష్యత్తు ఉజ్వల భరితంగా ఉండాలని ఆకాంక్షించారు. అంతేకాకుండా పల్లం పాఠశాల అభివృద్ధి కోసం కూడా తన సొంత నిధులతో రూ. లక్ష రూపాయల వ్యయంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి తన బాధ్యతగా భావిస్తున్నానని స్పష్టం చేశారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా విద్యార్థులు కృతజ్ఞతాభావంతో "థాంక్యూ గిరిధర్ రెడ్డి సార్" అంటూ గట్టిగా నినాదాలు చేశారు. ఆయన సేవలను ప్రశంసిస్తూ చప్పట్లతో తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కూడా గిరిధర్ రెడ్డి సేవాభావాన్ని కొనియాడారు. తన తల్లిదండ్రులు కీర్తిశేషులు గంగలపూడి పుల్లారెడ్డి, సుందరమ్మల జ్ఞాపకార్థంగా ఈ సేవా కార్యక్రమాలను చేపట్టిన గంగలపూడి గిరిధర్ రెడ్డి సేవా స్ఫూర్తి అందరికీ ఆదర్శంగా నిలిచింది.

# మెగా వైద్య శిబిరం విజయవంతం

- ఎస్పీ ప్రశాంత్ శివకిషోర్ ఆదేశాల మేరకు పెదరావిగూడెంలో ఏర్పాటు

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్



ఏలూరు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు పోలవరం డిఎస్పీ వెంకటేశ్వరరావు ఆధ్వ ర్యంలో కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా కుక్కునూరు సిఐ రమేష్ బాబు, ఎస్సై రాజారెడ్డి మండలంలోని పెదరాయి గూడెం గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఏలూరుకుచెందిన ఆశ్రశీ హాస్పిటల్ నుండి వివిధ విభాగాలకు చెందిన నైపుణ్యత కలిగిన డాక్టర్లు ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించారు. ముఖ్యంగా కంటి పరీక్ష, కీళ్లవ్యాధులు, కిడ్నీ పరీక్ష, షుగరు, బీపీ,హృదయ సంబంధిత వ్యాధులకు ప్రథమచికిత్స అందించారు. పెదరావి గూడెం చుట్టుపక్కల ఉన్న ఏజెన్సీ గిరిజన గ్రామాలనుంచి సుమారు 500 మంది ఈ వైద్య శిబిరానికి హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

# తణుకు నియోజకవర్గంలో తాగునీటికి ప్రాధాన్యత

**- రూ. 54 కోట్లు నిధులతో తాగునీటి పథకాలు**
**- 11 వాటర్ ట్యాంకులు, పైపు లైన్లు విస్తరణకు చర్యలు**
**- తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ వెల్లడి**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్

తణుకు నియోజకవర్గంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా ఇంటింటికీ తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేసి నేరుగా గోదావరి జలాలు అందించడానికి ప్రణాళికలు చేస్తున్నామని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. అమరజీవి జలధార పథకం కింద దాదాపు 300 కిలోమీటర్లు మేర పైపు లైన్లు నిర్మించి రూ. 20 కోట్లు పైగా నిధులు వెచ్చించడానికి చర్యలు చేపట్టామన్నారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. నియోజకవర్గంలోని తణుకు, ఇరగవరం, అత్తిలి మండలాల్లో కుళాయిలు, వాటర్ ట్యాంకుల నిర్మాణానికి మొత్తమ్మీద రూ. 54 కోట్లు పైగా నిధులు ఖర్చు చేయడానికి ప్రణాళికలు చేస్తున్నట్లు వెల్లడించారు. అత్తిలి మండలంలో అత్తిలి, ఆరవల్లి గ్రామాల్లో 90, 40 కిలో లీటర్ల సామర్థ్యం కలిగిన బాటర్ ట్యాంకుల నిర్మాణానికి రూ. 35.50 లక్షలు కేటాయించామన్నారు.

ఇరగవరం మండలం తూర్పువిప్పర్రులో రూ. 19.63 లక్షల వ్యయంతో 30 కిలో లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంకు, ఏలేటిపాడులో రూ. 14. 25 లక్షలతో 20 కిలో లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంకు, యర్రాయిచెరువులో రూ. 14. 25 లక్షల వ్యయంతో 20 కిలో కిలోలీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంకు, కత్తవపాడులో రూ. 25.91 లక్షల వ్యయంతో 60 కిలో లీటర్ల సామర్థ్యం



కలిగిన వాటర్ ట్యాంకు, రేలంగి చుక్కావాటితోటలో రూ. 14.25 లక్షలతో 20 కిలో లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంకు, అంతెనవారిపాలెంలో రూ. 14.25 లక్షలతో రూ. 20 కిలో లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంకు, చీలివారిపేటలో రూ. 11.05 లక్షల వ్యయంతో 10 కిలో లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంకు, కేతావారిపాలెంలో రూ. 14.25 లక్షల వ్యయంతో 20 కిలో లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంకుతోపాటు తణుకు మండలం దువ్వలో రూ. 35.59 లక్షల వ్యయంతో 90 కిలో లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంకు నిర్మాణానికి చర్యలు చేపట్టామన్నారు. మొత్తం 11 వాటర్ ట్యాంకులను నిర్మించడానికి 10 చోట్ల స్థల సేకరణ చేసి ఆరు చోట్ల పనులు ప్రారంభించినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నియోజకవర్గ ప్రజలకు తాగునీటి సరఫరా ఇబ్బందులు రానీయకుండా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సహకారంతో అమరజీవి జలధాన పథకం ద్వారా నిధులను సమీకరించినట్లు వెల్లడించారు. త్వరలోనే ఈ పథకాలు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే రాధాకృష్ణ వెల్లడించారు.

## మార్చి నెల స్పెషల్ ఆఫర్:

## SBI LIFE ఇన్సూరెన్స్‌తో రెట్టింపు లాభాలు

గాయత్రి వార్తలు



మీ కుటుంబ భవిష్యత్తుకు భరోసానిస్తూ, అధిక లాభాలను పొందేందుకు ఇదే సరైన సమయం. ఈ మార్చి నెలాఖరు లోపు ఇన్సూరెన్స్ పాలసీని తీసుకోండి, ఈ ?పాలసీ తీసుకోవడం వల్ల పాలసీపై ఒక సంవత్సరం అదనపు బోనస్ లభిస్తుంది.?వయస్సు తగ్గింపు టెక్నికల్ విధానంలో ఒక సంవత్సరం వయస్సు తగ్గుతుంది, దీనివల్ల మీరు తక్కువ ప్రీమియం చెల్లించే అవకాశం ఉంటుంది.?తక్కువ ప్రీమియం: ఇతర సమయాలతో పోలిస్తే మార్చి నెలలో తక్కువ ప్రీమియంతో పాలసీ పొందే సువర్ణావకాశం.?బ్యాక్ డేటింగ్ సదుపాయం: అవసరానికి అనుగుణంగా పాలసీని బ్యాక్ డేటింగ్ చేసుకునే వెసులుబాటు కలదు.?అధిక లోన్ సదుపాయం: అత్యవసర సమయాల్లో మీ పాలసీపై ఎక్కువ మొత్తంలో లోన్ పొందే అవకాశం ఉంటుంది.?త్వరిత మెచ్యూరిటీ: సాధారణం కంటే మీ పాలసీ గడువు త్వరగా పూర్తి అవుతుంది.?ఫాస్ట్ ట్రాక్ క్లియరెన్స్: మార్చి నెలలో తీసుకునే పాలసీలకు వేగవంతమైన అనుమతులు లభిస్తాయి.?టాక్స్ బెనిఫిట్స్: సెక్షన్ 80జ కింద ఆదాయపు పన్ను మినహాయింపులు పొందవచ్చు.?మరిన్ని ప్రయోజనాలు: మార్చి ఎండింగ్ సందర్భంగా పైన పేర్కొన్నవే కాకుండా ఇంకా ఎన్నో ప్రత్యేక ప్రయోజనాలు అందుబాటులో ఉన్నాయి.?ముగింపు: ఆలస్యం చేయకండి! మార్చి నెలాఖరు లోపే మీ పాలసీని ఖరారు చేసుకొని మీ కుటుంబానికి రక్షణ కవచాన్ని ఏర్పాటు చేసుకోండి.

# పేద కుటుంబాల ఆడబిడ్డల పెళ్లిళ్లకు అండగా నిలవడమే మా లక్ష్యం

గాయత్రి వార్తలు

జహీరాబాద్ నియోజకవర్గం హుగ్గేల్లీ సర్పంచ్ పట్లోళ్ళ విమల శ్రీనివాస్‌రెడ్డి సామాజిక సేవను తన బాధ్యతగా భావిస్తూ, పేద కుటుంబాల్లోని ఆడబిడ్డల వివాహాలకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలవాలనే సంకల్పంతో హుగ్గేల్లీ గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ విమల శ్రీనివాస్‌రెడ్డి, మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. రాజకీయాల కంటే సేవే మిన్న అని భావించే ఆమె, నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటూ అందరి ప్రశంసలు అందుకుంటున్నారు.వివాహ వేడుకలో ప్రత్యేక అతిథిగా సర్పంచ్ హుగ్గేల్లీ గ్రామానికి చెందిన మర్పల్లి గొల్ల యాదమ్మ - మల్లయ్య దంపతుల కుమార్తె పూజ (శిరీష) వివాహ వేడుక బుధవారం రోజున దిగ్వాల్‌లోని నేషనల్ ఫంక్షన్ హాల్‌లో అత్యంత వైభవంగా జరిగింది. ఈ శుభకార్యానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సర్పంచ్ విమల శ్రీనివాస్‌రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారు నిండు నూరేళ్ళు సుఖసంతోషాలతో, అన్యోన్యంగా వర్ధిల్లాలని మనసారా ఆకాంక్షించారు.ఆర్థిక సాయం అందజేత ఈ సందర్భంగా వధువు కుటుంబానికి తన వంతు సామాజిక బాధ్యతగా 11,000/- (పదకొండు వేల రూపాయల) నగదు చెక్కును వివాహ కానుకగా సర్పంచ్ అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ..”సమాజంలో నిజమైన మార్పు రావాలన్నా, నిరుపేద కుటుంబాల్లో వెలుగులు నింపాలన్నా ప్రతి ఒక్కరూ తమకు తోచిన రీతిలో సామాజిక సేవలో భాగస్వాములు కావాలి. ముఖ్యంగా ఆడబిడ్డల పెళ్లిళ్ల సమయంలో ఆర్థిక ఇబ్బందులు పడే కుటుంబాలకు తోడుగా నిలవడాన్ని



నేను ఒక పవిత్రమైన బాధ్యతగా భావిస్తున్నాను. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తాను.” అని పేర్కొన్నారు.? ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సింహారెడ్డి, గ్రామ సీనియర్ నాయకులు నర్సింహులు, శంకర్ రెడ్డి, రాములు, పాండురంగా రెడ్డి, కె. రాజు, విశ్వనాథం, నర్సింహులు, బాగన్న, నర్సింహారెడ్డి, బక్కప్ప, విఠల్ తో పాటు గ్రామ పెద్దలు, యువకులు మరియు వధువు కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.సర్పంచ్ చేసిన ఈ ఆర్థిక సహాయాన్ని మరియు వారి సేవా దృక్పథాన్ని గ్రామ ప్రజలు, వధువు తల్లిదండ్రులు కొనియాడారు.

## నుతన వధువరులను ఆశీర్వదించిన బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు సోయం వీరభద్రం

గాయత్రి వార్తలు



అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం చీపురుగుడెం గ్రామం లో చీధర దుర్గారావు -లక్ష్మి దంపతుల కుమారుడు అర్జున్- జ్యోతిల వివాహము కి హాజరు అయి నుతన వధువరులను ఆశీర్వదించి, వివాహ శుభాకాంక్షలు తెలియజేసిన బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు సోయం వీరభద్రం.ఈ కార్యక్రమంలో సోయం ఎర్రయ్య,సత్యనారాయణ,తాటి చిన్న వెంకటేశ్వర్లు ,కోర్సా వెంకటేష్,బుద్దుల కృష్ణ,వుకే చలమరావు,రాంబాబు పలువులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే దొంతి పరామర్శ

గాయత్రి వార్తలు

చెన్నారావుపేట మండలం బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి పరామర్శించారు.మండలం లోని పాపయ్యపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు అమీరొద్దీన్ చిన్న కుమారుడు ప్రమాదానికి గురైనాడు.చికిత్స తీసుకొని ఇంటి వద్ద కోలుకుంటున్న అమీరొద్దీన్ కుమారుడిని పరామర్శించారు.ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షుడు సిద్దన రమేష్ మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పార్వతమ్మ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ ఆయా గ్రామాల సర్పంచులు రంజిత్ కంది శ్వేత క్రిష్ణ చైతన్య వీరా సింగ్ రవి నాయక్ మాజీ సర్పంచ్ మజ్జిక రాంబాబు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఉప సర్పంచ్ బండి హరీష్ ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ నాయక్ ఆయా గ్రామాల అధ్యక్షులు కొమురయ్య రవి నాయక్ మాజీ అధ్యక్షుడు కంచ ప్రభాకర్ నాయకులు మేడి సంతోష్ కన్నమ్ సందీప్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.



# మార్చి 10న గన్‌పార్క్‌లో మిలియన్ మార్చ్ విజయవంతం చేయాలి

**- తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట మల్లయ్య పిలుపు**

గాయత్రి వార్తలు

హైదరాబాద్‌లోని గన్‌పార్క్ వద్ద మార్చి 10న నిర్వహించనున్న మిలియన్ మార్చ్‌ను భారీగా విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట మల్లయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం కరీంనగర్ అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మిలియన్ మార్చ్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వెంకట మల్లయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులు, రాజకీయ పార్టీలకు అతీతంగా వివిధ ఉద్యమకారుల సంఘాలు, విద్యార్థి, యువజన, మహిళా, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, కవులు, రచయితలు, కళాకారులు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని మిలియన్ మార్చ్‌ను



విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు మార్వాడి సుదర్శన్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నగర అధ్యక్షుడు గోడిశాల రమేష్, కరీంనగర్ జిల్లా ప్రచార కార్యదర్శి వొడ్నాల రాజు, లింగంపల్లి సత్యనారాయణ, జిల్లా అధ్యక్షురాలు పద్మారెడ్డి, చిలుముల మహేందర్, నగర సహాయ కార్యదర్శి గంగిపల్లి సతీష్, నగర కార్యదర్శి పెద్దపల్లి మధుసూదన్, సహాయ కార్యదర్శి తోట రాకేష్, గాజర్ల పెంటయ్య, పల్లె నారాయణ గౌడ్, మహమ్మద్ అజీముద్దీన్, కళ్యాడాపు రేఖా, ఆసియా సుల్తానా, సరస్వతి, సువర్ణ, పల్లె మురళి గౌడ్, మహమ్మద్ అబిద్ అలీ, కరుణాకర్, నర్సింగ్, రోజు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్ భాస్కర్ నాయక్ ను సన్మానించిన : పెద్దపెల్లి జిల్లా సేవాదళ్ అధ్యక్షులు బొల్లి స్వామి

గాయత్రి వార్తలు

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో కరీంనగర్ కిసాన్ నగర్ 28 వ డివిజన్ కార్పొరేటర్ భాస్కర్ నాయక్ ఇటీవల ఎన్నిక కావడం తో భాస్కర్ నాయక్ తన సొంత మండలం ధర్మారం మండలం కు ధర్మారం మండల నాయకులు పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు ధర్మారం వాస్తవ్యులు బొల్లి స్వామి తో పాటు సర్పంచులు మాజీ ఎంపిటిసిలు, కరీంనగర్ కార్పొరేటర్ భాస్కర్ నాయక్ ను ఆహ్వానించి ఘనంగా సన్మానించినారు మొట్టమొదటిసారి కార్పొరేటర్ అయిన తర్వాత తన సొంత మండలం ధర్మారంకు వచ్చిన భాస్కర్ నాయక్ మొదట భారత రత్న రాజంగా నిర్మాత ప్రపంచ మేధావి అయిన బాబా సాహెబ్ అంబేడ్కర్ కి పూల మాల వేసిన అనంతరం సేవాదళ్ అధ్యక్షులు బొల్లి స్వామి ఆధ్వర్యంలోని ధర్మారం మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు మాజీ ఎంపీటీసీ సభ్యులు ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొనారు. అనంతరం బొల్లి స్వామి మాట్లాడుతూ ధర్మారం మండల లోని బంజారుపల్లి గ్రామానికి చెందిన భాస్కర్ నాయక్ కరీంనగర్ కార్పొరేటర్ కావడం మాకు ధర్మారం మండలానికి గర్వకారణం. భాస్కర్ నాయక్ గత 30 సంవత్సరాల నుండి చురుకుగా ఉత్సాహంగా ధర్మారం మండల ప్రజలకు పేదలకు అందరికి అందుబాటులో ఉంటూ ఎన్నో సేవ కార్యక్రమాలు చేశారు.తను శ్రమించి ఉన్నత స్థానానికి చేరుకునందున మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఘన సన్మానం చేయడం జరిగింది. భాస్కర్ నాయక్ ఒక లక్ష్యం చేరుకోవడానికి నిరంతరం శేమించే వ్యక్తి.తను మున్ముందు ఇంకా ఉన్నత పదవుల చేపట్టి ప్రజలకు సేవ చేసే అవకాశం రావాలి అని కోరుకున్నారు.కార్పొరేటర్ భాస్కర్ నాయక్ మాట్లాడుతూ ఇంత ఘనంగా సన్మానించిన సర్పంచులకు మాజీ ఎంపీటీసీలకు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు నేను ఎపుడైన ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు ఈ సన్మాన కార్యక్రమంలో కమర్ఖాన్పేట్ సర్పంచ్ మహేష్,నర్సింగాపూర్ సర్పంచ్ కొమురయ్య,పేర్కపల్లె సర్పంచ్ గొల్ల



కృష్ణ, కమర్ఖాన్పేట్ కె తండా సర్పంచ్ వాగ్య నాయక్, ఎర్రగుంటపల్లి సర్పంచ్ దూడ తిరుపతి,మాజీ ఎంపీటీసీ బద్ధం అజయపాల్ రెడ్డి,కుమార్ నాయక్, బెక్కం అంజయ్య, కుంటల నర్సయ్య, కెపి శేఖర్, బుట్టి సాగర్(సంతోష్), ఆటో యూనియన్ అధ్యక్షులు మందపల్లి శివరాజ్,మాజీ ఎంపీటీసీ ఎస్సి ఎస్టి మైనార్టీ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## నూతన సర్పంచులకు అవగాహన సదస్సు ముగింపు

**- గ్రామ స్వరాజ్యమే లక్ష్యం అంటున్న నూతన సర్పంచులు**

గాయత్రి వార్తలు



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లో నూతనంగా ఎన్నుకోబడ్డ సర్పంచుల కోసం ఐదు రోజులుగా నిర్వహిస్తున్న ప్రత్యేక అవగాహన సదస్సు గురువారంతో ముగిసింది. స్థానిక సంస్థల బలోపేతం, పంచాయతీరాజ్ చట్టం, సర్పంచుల అధికారాలు మరియు బాధ్యతలపై నిపుణులు శిక్షణ ఇచ్చారని నూతన సర్పంచులు తెలిపారు. నూతనంగా ఎన్నుకోబడ్డ సర్పంచులు గ్రామ స్వరాజ్యం లక్ష్యంగా పాలన చేస్తామని, పాలనపరమైన మెలకువలు నేర్చుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా నూతన సర్పంచులు మాట్లాడుతూ తమ మీద నమ్మకంతో ఎన్నుకున్న గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామాభివృద్ధికి పాటుపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న ప్రజా ప్రతినిధులు మరియు నూతనంగా ఎన్నుకోబడ్డ సర్పంచులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

***GAYATHRI VARTHALU Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,*** SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/25/A1201 .. Cell No - 7386045673 ..... Printed At SUNDAY PRINTING PRESS, SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.